30

# ముందుగా నరకపు రుచి

## (9:12-19)

మన గత పాఠంలో, భయంకరమైన "మిడత – గుర్రం – తేలు – మానవ హైబ్రిడ్స్‌ను" భూమిమీదికి విడిచిపెట్టినట్టు చూచాం.[1] మానవ జాతికి అవి కలిగించిన బాధ మానవ జాతికి మార్పును అవి కలిగించ లేదు. అయితే దేవుడు మానుకోలేదు. నరులను తిరిగి తన యొద్దకు రప్పించడానికి ప్రతి విధానాన్ని ఉపయోగించుకొనడానికి తీర్మానించు కున్నాడు. అందును బట్టి ఆయన 9:12లో యిలా ప్రకటన చేస్తున్నాడు: "మొదటి శ్రమ గతించెను; ఇదిగో మరి రెండు శ్రమలు ఇటు తరువాత వచ్చును" (8:13 చూడు). అయిదవ బూర ప్రకటనతో బాధించు మిడతలు "మొదటి శ్రమగా" సూచింపబడింది. తరువాత శ్రమ ఈ పాఠానికి అంశమైయుంటుంది: ఆరవ బూర ఊదినప్పుడు దూతలు/సైన్యం ప్రత్యక్షమయ్యింది. ప్రభువు తిరిగి వచ్చునప్పుడు మూడవ చివరి శ్రమకు కడవరి బూర మ్రోగింపబడుతుంది (11:15-19).

ఏడు బూరలను చదవడంలో, క్రమేణా అభివృద్ధి పొందడాన్ని మనం చూచాం: జీవితాన్ని పాపము కసాయి దుకాణంగా చేస్తుంది. పాపము బాధిస్తుంది వేదిస్తుందని అయిదవ బూర ప్రకటించింది. ఆరవ బూరను మనం చదువుచుండగా, పాపము తరచుగా మరణంగా పరిణమిస్తుందని మనం చూస్తాం. పాపము పాపికి హాని చేయడం మాత్రమే కాదు, కాని అది యితరుల మీద కూడ తన ప్రభావాన్ని కనుపరచుతోంది.

### బలిపీఠంనుండి స్వరం (9:13)

ఆరవ దూత బూరను ఊదినప్పుడు, దేవుని యెదుట ఉన్న "సువర్ణ బలిపీఠము యొక్క కొమ్ములనుండి[2] యొక స్వరము" రాగా యోహాను విన్నాడు (13 వ.). 8:3లో సువర్ణ బలిపీఠాన్ని గూర్చి మనం చదువుతాం. ఆ బలిపీఠం మీద, పరిశుద్ధుల ప్రార్థనలతో ధూపద్రవ్యం కలుపబడింది. ఆ ప్రార్థనలకు ఫలితంగా, నమ్మకమైన వారిపట్ల న్యాయాన్ని కనుపరచడానికి బలిపీఠంనుండి అగ్ని భూమిమీదికి పడవేయబడింది. దేవుడు తన ప్రజల ప్రార్థనలను విన్నపాలను ఆలకిస్తాడని గుర్తు చేయడానికి బంగారు బలిపీఠం తిరిగి పరిచయం చేయబడింది.

"ఆ నాలుగు కొమ్ములనుండి వచ్చిన స్వరము" ఎవరిదో మనకు తెలుపబడలేదు. 16:7లో బలిపీఠమే మాట్లాడింది, యిక్కడ విషయం కూడ అదే అయ్యుండవచ్చు. ప్రాముఖ్యమైన వివరం ఏమంటే ఆ బలిపీఠము "దేవుని యెదుట" ఉంది. కొమ్ములనుండి

వచ్చిన మాటలు దైవికమైన ఆజ్ఞయై ఉంది.

## యూఫ్రటీసునుండి దూతలు (9:14-16ఎ)[3]

బూర ఊదెడి దూతతో ఆ స్వరం యిలా అంది, "-యూఫ్రటీసు అను మహానది యొద్ద బంధింపబడియున్న నలుగురు దూతలను వదలిపెట్టుము" (14 వ.).[4] ఆ ఆజ్ఞ పాటించబడింది: "మనుష్యులలో మూడవ భాగమును సంహరింపవలెనని అదే సంవత్సరమున అదే నెలలో అదే దినమున, అదే గంటకు సిద్ధపరచబడియుండిన ఆ నలుగురు దూతలు వదిలిపెట్టబడిరి" (15 వ.).

14, 15 వచనాలలో చాల ఆసక్తిని రేపే వివరాలున్నాయి:

(1) ఎక్కడ అనే ఒక విషయముంది: "యూఫ్రటీసు అను మహానది యొద్ద" ఆ దూతలు బంధింపబడియున్నారు. తరువాత, ఆరవ పాత్ర "యూఫ్రటీసు అను మహా నది మీద" కుమ్మరింపబడుతుంది (16:12), అందును బట్టి ఆ స్థలం విశేషమైనట్టు గోచరిస్తుంది.

యూదులకు సంబంధించినంతమట్టుకు యూఫ్రటీసు ప్రత్యేకమైన భావం కలిగియుంది: ఏదెనునుండి ప్రవహించిన నాలుగు నదులలో అది యొకటి (ఆదికాండము 2:10, 14) – నరుని తొలి నివాసము, తొలిగా పాపం చేసింది కూడ అక్కడే (ఆదికాండము 3). అబ్రాహాముకు వాగ్దానం చేయబడి, అబ్రాహాము సంతతికి యివ్వబడిన భూమికి అది ఉత్తరపు సరిహద్దుగా ఉంది (ఆదికాండము 15:18; నిర్గమకాండము 23:31; 1 రాజులు 4:21). దానితోపాటు, అది నిరంతరము అపాయమునకు మూలమైయుంది, ఎందుకంటె వారికి బహు బలీయంగా ఉండిన శత్రువులు నదిని ఆనుకొనియున్నారు. తమ పాపముల నిమిత్తము వారు శిక్షింపబడతారని దేవుడు ఇశ్రాయేలును హెచ్చరించడంలో యూఫ్రటీసు ప్రస్తావించబడింది (యెషయా 8:5–8; యిర్మీయా 46:10 చూడు). అష్షూరీయులును, బబులోనీయులును చివరకు యూఫ్రటీసును దాటి వచ్చి ఉత్తర దక్షిణ రాజ్యాలను చెరగొనిపోయారు – యూదులకది మహా గొప్ప అవమానం.

రోముకు కూడ యూఫ్రటీసు అంటే ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. దానికి ఆవల పార్తీయ ఉంది. రోమా సామ్రాజ్యపు సరిహద్దుల్లో పరిణామాలు కలిగియుండిన సైనిక బలం. పార్తీయ లోకంలో భీతిని కల్పించే యుద్ధ దృశ్యాలు గలది. క్రీ.పూ. 53లో, పార్తీయుల చేతిలో క్రాసస్ వద్ద హీనమైన ఓటమి పొందిన తరువాత, "మహా నదియైన యూఫ్రటీసు" దాటి "తూర్పు దేశపు రాజులు" దాడి చేస్తారంటే చాలు, దానితో రోమా సైనికాధికారికి వెన్నుపూసలో చలి పుట్టుకొస్తుంది (16:12).

రోమును కూలద్రోయడానికి మూడు విషయాలు ఏకమైనట్టు రే సమ్మర్స్ అన్నాడు: ప్రకృతి విపత్తులు, అంతరంగీక చెరుపు (మురుగుడు), పైనుండి దాడి. మొదటి నాలుగు బూరలు ఈతి బాధలు (ప్రకృతి విపత్తులు) అనేవాటితో కూడినవై ఉండగా, అయిదవ బూర అంతర్గత కుళ్లును సూచిస్తున్నట్టు అతడు ప్రస్తావించాడు. ఆరవ బూర వెలుపలినుండి వచ్చిన దండయాత్రకు సింబాలిక్ రిప్రెసెంటేషన్ అని అతడు ప్రకటించాడు.[5] ఈ లేఖన

భాగంనుండి ఆలాటి వర్తింపు ఒకటి చేయవచ్చు.

ఏదియెలాగున్నా, ఈ భాష సింబాలిక్ మాత్రమే గాని అక్షరార్థం కాదని గుర్తుంచు కోవాలి. భౌగోళికంగా ఒక ప్రదేశమో లేక దండెత్తే ఒక ప్రత్యేకమైన సైన్యమో అనేది అపొస్తలుని మనస్సులో లేదు. అపాయం సమీపంలో ఉన్నట్టును – పాపమును బట్టి అపాయం దగ్గరగా ఉందని వారి అభిప్రాయం. యూఫ్రటీసును అధిగమించియున్న సైన్యం "ఏ మానవ సైన్యము కంటెను ఎక్కువ భయంకరమైనదై యుంటుంది. అది మానవాతీతమైనదై, నిజంగా నరకమును పోలినదై ఉంటుంది."[6]

(2) ఎప్పుడు అనే వివరణ సూచనప్రాయమయ్యింది: "అదే సంవత్సరమున అదే నెలలో అదే దినమున, అదే గంటకు" ఆ నలుగురు దూతలు సిద్ధపరచబడ్డారు (15ఎ వ.). "ఒక నిర్ణీతమైన సమయాన్ని" గూర్చి నాటక రూపంగా అది చెప్పడమైయుంది – ప్రత్యేకమైన సమయం "దేవుని మనస్సులో నిర్ణయమై ఉంది."[7] "అదే గంట దినము మాసము సంవత్సరము" అని NIV అంది. "సరియైన సంవత్సరము యొక్క సరియైన మాసపు సరియైన దినము యొక్క సరియైన గంట" అని SEB అంది.[8] ఈ వచనపు సందేశం – సమస్తం దేవుని వశంలో ఉంది అని. ఆయన టైమ్ టేబుల్ ఆయనకు మాత్రమే తెలుసు (అపొస్తలుల కార్యములు 1:7 చూడు) – సరియైన సమయంలో ఆయన ఏర్పాట్లు జరుగుతాయి. దానిమీద ఆయన ప్రజలు నమ్మకం పెట్టుకోవచ్చు!

(3) ఎందుకు అనే వివరణలోనికి పరిశీలించుతున్నట్టును కలతపరచుతున్నట్టును ఉంది: "*మనుష్యులలో మూడవ భాగాన్ని చంపేలా*" ఆ దూతలు విడిపింపబడ్డాయి (15బి వ.). మొదటిసారిగా, మనుష్యుల మరణంతో కూడిన ఉద్దేశం ఈ బూరతో జతకూడియుంది. మొదటి నాలుగు బూరలు ప్రకృతి సిద్ధమైన లోకంవైపు నడిపించ బడ్డాయి, ప్రజలు పరోక్షంగా మాత్రమే బాధింపబడ్డారు. అయిదవ బూర నరులవైపు మళ్లించబడింది. అయితే మిడతలకు "ఎవరిని చంపడానికి అనుమతి యివ్వబడలేదు" (9:5ఎ). ఆరవ బూర యొక్క ఉద్దేశం స్పష్టంగా ప్రకటింపబడింది, ముందటి దానికి భిన్నంగా, మానవ జాతిలో మూడవ వంతును రూపుమాపనైయుంది.

మరోసారి, తీర్పు భాగమైయుంది: మానవ జాతి అంతా నాశనం చేయబడలేదు. మూడవ వంతు "మాత్రమే."[9] మానవాళిలో మూడింట రెండు వంతులు తాకబడలేదు (9:20ఎ). మారుమనస్సు పొందాలని దేవుడు నిరీక్షించినవారు. మూడింట రెండు పాళ్లలో ఉన్న ఈ జనులతో దేవుడు అక్కర చూపాడు.

(4) ఎవరు అనేది ఈ భాగంలో బహు దిగ్భ్రమను కలిగించేది: "*నలుగురు దూతలను వదిలిపెట్టుము ... మరియు ఆ నలుగురు దూతలు విడిపింపబడ్డారు*" (14బి, 15ఎ వచనాలు). ఈ నలుగురు దూతలే నాలుగు వాయువులను పట్టుకున్నవారో కాదో (7:1),[10] వారు "మంచివారో," "చెడ్డవారో" అవసరం లేదు. వారెవరైనా వారు ఏమైయున్నా, వారు దేవునిచేతను ఆయన ఆజ్ఞచేతను వశపరచబడినవారై యున్నారు. వారు నలుగురు దూతలైయున్నారన్న వాస్తవం లోకమంతటివైపుకు వారి చర్య నడిపింపబడినట్టు కేవలం సూచింపబడింది.[11]

మనం తరువాత వచనం చదివేటప్పుడు, "ఎవరు" వస్తారనేది కలతపరచే భాగమై

ఉంది. ఒక ప్రత్యేకమైన పని జరిగించడానికి ఆ దూతలు సిద్ధంగా ఉంచబడ్డారు. ఇప్పుడు వారు ఆజ్ఞలు జారీ చేయబడి విడిపింపబడ్డారు. ఆ దూతలు తమకు ఆజ్ఞాపింపబడినవాటిని జరిగిస్తారని నిరీక్షించి మనం చదువబోతాము. దానికి బదులు, "గుఱ్ఱపురౌతుల సైన్యముల లెక్క యిరువది కోట్లు" అని మనం చెప్పబడ్డాం (16ఎ వ.). గుఱ్ఱపు రౌతులా? ఈ గుఱ్ఱపు రౌతులు ఎక్కడనుండి వచ్చారు? మరెన్నటికి జ్ఞాపకం చేయబడకుండునట్లు ఆ నలుగురు దూతలు మన దృష్టినుండి తొలిగింపబడ్డారు.

యూఫ్రటీసుకు అడ్డంగా ఆ గుఱ్రపు రౌతుల సైన్యాన్ని నడిపించడానికి ఆ నలుగురు దూతలు ఇన్ చార్జిగా ఉన్నట్టు అనేకమంది వ్యాఖ్యానకర్తలు ఊహిస్తారు. అది అయ్యుండవచ్చు కాని అలా సూచించేది లేఖనంలో ఏమీ లేదు. కలవంటి దర్శనపు లక్షణాన్ని మనస్సులో ఉంచుకొని, మరొక అవకాశాన్ని చెప్పనివ్వు. ఆ దూతలకు యిచ్చిన ఆనతి "మానవుల్లో మూడవ భాగాన్ని చంపుడని" (15 వ.), అయితే ఈ ఆజ్ఞను జరిగించినవారెవరు? వారి స్థానంలో ఈ గుఱ్రపు రౌతులు (9:18). కాబట్టి నన్ను ఈ సలహా యివ్వనిమ్ము:

దూతలు = సైన్యం
మరియు
సైన్యం = దూతలు

Robert Mulholland యిలా రాశాడు, "దర్శనపు అనుభవానికి బహుగా సాధారణమైన అలంకారపు మార్పులయందు ఒకదానిలో, నలుగురు దూతలు తటాలున భయంకరమైన గుఱ్రపు రౌతుల సైన్యంగా మారిపోయింది."[12] "morphing" "మార్పు చేయుట" అని పిలువబడే ప్రత్యేక ప్రభావాన్ని నవ సినిమా నిర్మాతలు ఉపయోగిస్తారు. ఒక వ్యక్తి (లేక ఒక విషయం) ఒక రూపంనుండి (మరియొక రూపంలోనికి) మరియొకనిగా లేక మరియొకటిగా మెత్తగా మార్పు చెందుట.[13] 9వ అధ్యాయం తరువాత భాగపు దృశ్యాన్ని మనం చిత్రిస్తుండగా, దూతల రూపం ప్రకాశవంతంగాను, వేగముగాను మహా గొప్ప సైన్యం మన యెదుట నిలిచేదిగాను మారిపోయింది.

## "నరకమునుండి వచ్చిన రౌతులు" (9:16-19)

"నరకమునుండి వచ్చిన గుఱ్రపు రౌతులు" ముందుకు సాగారు. (పేజీ 58 చూడు.) "మెసొపొతమియా నుండి పాడుచేసికొంటూ పాము తోకలు కలిగి, అగ్ని నాసికారంధ్రములలో గుండా వస్తున్న 20 కోట్ల గుఱ్రాలను" యోహాను స్వయంగా చిత్రించాడు.[14]

"గుఱ్ఱపు రౌతుల సైన్యముల లెక్క యిరువది కోట్లు" అని అపొస్తలుడు తొలిగా ప్రతిపాదించాడు (16ఎ వ.). ప్రకటనలోని మహా గొప్ప పెద్ద సంఖ్యలలో యిది యొకటి. "గుఱ్ఱపు రౌతుల సైన్యపు పార్మేషన్‌లో ఒక మైలు వెడల్పునను ఎనభై అయిదు మైళ్ల పొడవునను

ఉంటుంది!"[15] 144,000 మందిని యోహాను చూచినప్పటివలె గాక (7:4), యింత గొప్ప సైన్యాన్ని అతడు లెక్కించుట అసాధ్యమౌతుంది. గనుక "వారి లెక్క యింత అని నేను *వింటిని*" అని తెలిపాడు (9:16బి). ఎవరో (ఒకవేళ ఒక దూతయై ఉండవచ్చు) ఆ మొత్తాన్ని అతనికిచ్చారు.

ఈ సంఖ్య అక్షరార్థంగా తీసికో పనిలేదు. ఇది దర్శనంలో చూడబడినట్టు తరువాత వచనం నొక్కి చెప్పుతుంది. "రెండు" అనేది బలాన్ని సూచిస్తుంది. "పదిని" దానిచేత హెచ్చించినప్పుడు సంపూర్ణత అధికం చేయబడుతుంది. "20 కోట్లు" *జయింపనలవికాని బలాన్ని* సూచిస్తుంది. అంతటి అత్యధికమైన సంఖ్యను ఉపయోగించవలసిన అవసరమేమి? Jim McGuiggan జవాబిచ్చాడు, "శత్రువు ప్రాణం పోవునంతగా భయపెట్టడానికి. అంతటి మహా గొప్ప సైన్యాన్ని తన ఆధీనంలో దేవుడు ఉంచుకున్నట్టు పరిశుద్ధులు ఆనందించడానికి. దేవునికి కలిగియున్న దిగ్భ్రమ కలిగించే అధికారాన్ని గూర్చి నొక్కి చెప్పడానికి"[16] మొదటి కారణంలో నేను చిన్న మార్పు చూస్తాను: "శత్రువులోనుండి పాపాన్ని (పారద్రోలడానికి) భయపెట్టడానికి." భూనివాసులను (మారుమనస్సుకు నడిపించడం) మారుమనస్సు పొందేలా హెచ్చరించడం బూరల యొక్క ఉద్దేశమైయుందని జ్ఞాపకముంచుకోవాలి.

తమ్మును హింసించేవారిని పారద్రోలడానికి చాలినంత మూలాధారం దేవునికి ఉన్నదని యోహాను నాటి క్రైస్తవులకు ఎవరూ ఎదుర్కొనలేనంత సైన్యం ఉందని ప్రకటింపబడింది. పాపం తెచ్చే ఫలితాలు భయంకరమైనవియు జయించునవియునై ఉంటాయని ప్రతి తరంలోని – జనములకు వ్యక్తులకు అది ప్రకటిస్తుంది!

రౌతులును గుర్రాలను వర్ణించడానికి యోహాను సిద్ధంగా ఉన్నాడు, అతడలా చేయక ముందు, "నాకు కలిగిన దర్శనమందు ఈలాగు చూచితిని" అని వివరించాడు ... (17ఎ వ.).

> తనకు కలిగిన ప్రత్యక్షతలు దర్శనమునందు తనకు అందించబడిన సంగతిని యోహాను ప్రత్యేకించి ప్రకటన గ్రంథంలో యిక్కడ మాత్రమే సూచించాడు. ఈ రిమార్కు "మితిమీరి చేర్చబడినది" కాదు ... కాని తన వర్ణనలు ఎక్కువ సింబాలిక్ స్వభావానికి తగినవి అని సూచనయై ఉన్నది.[17]

"గుఱ్ఱములను గూర్చియు వాటిమీద ఆసీనులైయున్నవారిని గూర్చియు" దర్శనములో యోహాను చూచినదేమి? మొదటిగా, "ఆ గుర్రపు రౌతులకు[18] నిప్పువలె ఎరుపువర్ణము, నీలవర్ణము, గంధక వర్ణముల మైమరువులుండెను"[19] (17బి వ.). యోహాను వర్ణన యొక్క ప్రభావాన్ని పొందడానికి చిత్రాలకు రంగులు చేర్చవలసియుంటుంది. దర్శనము మూడు ప్రాథమిక రంగులను వినియోగిస్తుంది: ఎరుపు, పసుపు, నీలము. నిప్పు రంగు ఎరుపు; హయాసింత్[20] పుష్పరంగు నీలము; గంధకము అనేది పసుపు రంగు. NCV యిలా అంటుంది, "అగ్నివంటి ఎరుపు, డార్క్ బ్లూ, గంధకము వంటి పసుపు రంగు మైమరువులు వారికుండెను."

రౌతులకంటెను గుర్రాలు యింకా ఎక్కువ యింప్రెసివ్‌గా ఉన్నాయి: "ఆ గుఱ్ఱముల

తలలు సింహపు తలలవంటివి" (17సి వ.). సింహపు గురుతు ముందు పలుమార్లు ఉపయోగింపబడింది (4:7; 5:5; 9:8). 9వ అధ్యాయంలో, ప్రాథమిక అర్థం బలములా కన్పిస్తుంది శిక్షించి నాశనం చేసే శక్తి రెండవ స్థానంలో గుప్తమై ఉంటుంది. సింహపు తలలు గల గుర్రాలు బలమైనవి వేలమందిని చంపడంలో అవి సాధనాలైయున్నాయి.

ఈ గుర్రాలు నిప్పులు వెళ్లగక్కుతున్నాయి: "వాటి నోళ్లలోనుండి అగ్ని ధూమ గంధకములు బయలు వెడలుచుండెను" (17డి వ.). ఒక క్షణంసేపు ఆగి అగ్ని, ధూమములను – వీక్షించి – గంధకపు వాసన చూడు. మురిగిన గుడ్డు వంటిదియు గంధకం మండే కారకమైన వాసన (ఘాటైన వాసన) చూచినవారు దాన్ని ఎన్నడూ మరువలేరు.

"అగ్ని ధూమ గంధకములు" ప్రభువు వద్దనుండి వచ్చు శిక్షకు అర్థమిచ్చు మారు పదమైయుంది. మైదానంలోని దుర్మార్గపు పట్టణాలను నాశనం చేసినప్పుడు, "సొదొమ మీదను గొమొఱ్ఱామీదను ... గంధకమును అగ్నిని ఆకాశమునుండి కురిపించి ..." (ఆదికాండము 19:24)[21] సాతానును వెంబడించడంలో నిలకడగా ఉన్నవారికి భద్రం చేయబడిన శిక్షను గూర్చి ప్రకటన తెలుపుతుంది:

> ... పరిశుద్ధ దూతల యెదుటను గొఱ్ఱెపిల్ల యెదుటను అగ్నిగంధకములచేత వాడు బాధింపబడును. వారి బాధసంబంధమైన పొగ యుగయుగములు లేచును ... (14:10, 11; 19:20; 20:10; 21:8లను చూడు).

నన్ను అపార్థం చేసికోవద్దు; సింహపు తలల వంటి ప్రకటన 9లోని భీకర జీవులు అగ్ని గంధకాలతో మండే గుండాన్ని రిప్రెసెంట్ చేస్తున్నాయని నేననడం లేదు. అయితే, నరకపు ముందు రుచిని అవి చూపడానికి వ్యక్తీకరించబడ్డాయంటే ఆ లైన్లోనే ఉంది. సంతోష సహవాసాల సందర్భాలలో, కొన్నిసార్లు, "యిది పరలోకపు ముందు రుచి" అని మనమంటాం. అదే విధంగా, నరకం ఎంత భయంకరంగా ఉండబోతుందో ఈ భయానకమైన గుర్రాలు చూడనిస్తాయి.

వాటి నోళ్లలోనుండి వచ్చే "అగ్ని ధూమ గంధకాలు ప్రాముఖ్యమైనవై యుండవచ్చు." 19వ వచనం యిలా అంటుంది, "ఆ గుఱ్ఱముల బలము వాటి నోళ్లయందును ..." ఉన్నది. యేసు నోటనుండి బయలువెళ్లు ఖడ్గమును గూర్చి మనం చదివేటప్పుడు (1:16; 2:16), ఖడ్గము ఆయన తీర్పు వాక్యమును సూచిస్తుందని తీర్మానించాం. ఇద్దరు సాక్షులను గూర్చి మనం చదువునప్పుడు, వారి నోళ్లనుండి అగ్ని బయలుదేరి వారి శత్రువులను నాశనం చేయనైయున్నట్టు చూడబోతాం (11:5); మరల, వారు ప్రకటించిన సందేశాన్ని అది సూచిస్తుండాలి. మహా ఘట సర్పం నోటనుండి వరదవలె నీటి ప్రవాహం వచ్చినట్టు చూస్తాం (సాతాను) (12:15), క్రీస్తు శత్రువుల నోటనుండి అపవిత్ర ఆత్మలు బయటికి వచ్చుటను (16:13); ఈ రెండు సంభవాలు అబద్ధాలను, దోషాలను, భక్తిహీనతను ప్రచారం చేసే అలవాటును సూచిస్తుంది.

"అగ్ని ధూమ గంధకాలు" గుర్రాల నోళ్లనుండి రావడం మనం ప్రస్తావించినట్టే – పలుకబడిన మాటలు "నరకపు ముందు రుచికి" మూలమైయున్నట్టు గుప్తం చేయబడినట్టు

గోచరిస్తుంది. సింహపు తలలున్న గుర్రాల నోళ్లనుండి అగ్ని ధూమములు వస్తున్నాయని నేను చదివినప్పుడు, యాకోబు 3:6 నాకు గుర్తొచ్చింది: "నాలుక అగ్నియే, నాలుక మన అవయవములలో ఉంచబడిన పాపప్రపంచమైన సర్వశరీరమునకు మాలిన్యము కలుగజేయుచు, ప్రకృతి చక్రమునకు చిచ్చుపెట్టును; అది నరకముచేత చిచ్చుపెట్టబడును."

నాశనకరమైన అగ్ని ఆ గుర్రాల నోళ్లనుండి కురిపించబడడంలో తప్పుడు సిద్ధాంతం చేర్చబడింది. "మానవ జాతికి వాటి నోళ్లగుండా నిజమైన బెదిరింపు వచ్చింది – దేవుని నుండి జనులను వేరుపరచిన అబద్ధ సిద్ధాంతాలేయని" Eldred Echols సూచించాడు.[22] ఏదియెలాగున్నా, మరణాన్ని డీల్ చేసే అగ్ని మత సంబంధమైన దోషానికే పరిమితి చేయకూడదు. మన పెదవులనుండి జారవిడిచే కఠినమైన ఆలోచనలేని మాటలు దోషపు ఉపదేశంవలన ఎందరిని నాశనం చేస్తాయో అందరిని నాశనం చేస్తాయి.

మరణకరమైన ఈ గుర్రాలను గూర్చిన మరొక వివరం 19వ వచనంలో కన్పిస్తుంది: "ఆ గుఱ్ఱముల బలము వాటి నోళ్లయందును వాటి తోకలయందును ఉన్నది, ఎందుకనగా వాటి తోకలు పాములవలె[23] ఉండి తలలు కలిగినవైనందున వాటిచేత అవి హాని చేయును." ఈ గుర్రాలు యిరువైపుల ప్రాణాలు తీసేవిలా ఉన్నాయి; వస్తూ పోతూ ఉండడంతో అవి చంపగలవు![24] తోకలను వంచుతూ, త్రిప్పుతూ కొట్టుతూ ఉండే భయంకరత్వాన్ని నేను ఆలోచిస్తుండగా, తేళ్ల కొండిలవంటి తోకలు గల మిడతలు జ్ఞాపకం వచ్చాయి. 9వ అధ్యాయంలోని గుర్రాలు "ఎదిగిన మిడతలు" అని పిలువబడ్డాయి.

గుర్రాల ఆయుధములకున్న శక్తిని 18వ వచనం నొక్కి చెప్పుతుంది: "ఈ మూడు దెబ్బలచేత, అనగా వీటి నోళ్లలోనుండి బయలువెడలుచున్న అగ్ని ధూమగంధకములచేత, మనుష్యులలో మూడవ భాగము చంపబడెను." వ్యక్తపరచబడిన మూడింటిలో ప్రతి ఒక్కదానికి "ఏదో యొక అర్థం" చూడ ప్రయత్నించకు. "తెగుళ్లు" నిర్గమకాండపు భాషలో భాగమైనట్టు, ప్రకటన అంతటిలో,[25] "మూడు" అనేది దైవిక తీర్పును సూచిస్తుంది.

ఇప్పటివరకు మనం లేఖనాన్ని కవర్ చేశాం. దృశ్యమంతటిని మనం యిప్పుడు ఏకంగా చూడవలసియుంటుంది.[26] వాస్తవానికి, 20 కోట్ల గుర్రపు సైన్యం దేన్ని రెప్రెసెంట్ చేస్తుంది?

గతంలో సూచించినట్లు, ప్రకటన 9లో సూచింపబడిన సైన్యం వాస్తవమైన సైన్యం అనేది కొందరికి యిష్టమైన వ్యాఖ్యానమైయుంది: మొదటి శతాబ్దపు పార్తీయులను ప్రెటరిస్టులు కేంద్రంగా చేసికొన్నారు; కొనసాగిన చరిత్ర పద్ధతివారు ఎనిమిది తొమ్మిది శతాబ్దాల ముస్లిమ్ సైన్యమంటారు. భవిష్యత్/వెయ్యేండ్ల పరిపాలనావాదులు చైనా సైన్యమంటారు. గుర్రాలను యుద్ధాయుధాలుగా తరచు చూపుతారు: రెండవ ప్రపంచ యుద్ధంలో నిప్పులు కక్కే గుర్రాలను యుద్ధ టాంకులుగా వ్యాఖ్యానాలు చేశారు. నేడు ఉద్రేక పూరితులు వీటిని మిసైల్ – లాంచర్స్‌గాను బహు జనులను చంపే మారణాయుధాలు గాను సూచిస్తారు.

ప్రకటన గ్రంథం యొక్క శైలిలోను ఉద్దేశంలోను పై చెప్పబడిన వ్యాఖ్యానాలు విరుద్ధంగా ఉన్నాయని నీవు యిప్పటికే గ్రహించియుండవచ్చు.[27] వందలకొలది సంవత్సరాల తరువాత మిస్టికల్ రెఫరెన్సుగా ఉన్న టాంక్స్, మిసైల్ – లాంచర్స్ వగైరాలు

మొదటి శతాబ్దంలోని క్రైస్తవులను ఎలా ఆదరిస్తాయి?

మరోవైపు, సాధారణంగా యుద్ధ విధానానికి గుర్రాలు వాటి రౌతులు సింబాలిక్‌గా ఉన్నాయనే దానికి నాకేమి అభ్యంతరం లేదు.[28] గతంలో తన ఉద్దేశాలను నెరవేర్చుకొనడానికి దేవుడు సైన్యాలను వినియోగించుకున్నాడని నీవు ఎరిగియుండవచ్చు; ఆ ఉదాహరణలతో పాత నిబంధన నిండియుంది. శక్తివంతమైన రోమా సామ్రాజ్యాన్ని కూలద్రోయడానికి దేవుడు వెలుపటి దండయాత్రను వినియోగించుకున్నాడనేది వాస్తవమే. తన ఏర్పాట్లను నెరవేర్చుకొనడానికి దేవుడు మన దేశంలో జరిగిన భయంకరమైన యుద్ధాలను సయితం వాడుకున్నాడు. ఉదాహరణకు, రెండవ ప్రపంచ యుద్ధం క్రీస్తు సంఘముల ప్రయాసలను అధికం చేసింది: తాము ఎక్కడ యుద్ధం చేశారో ఆ చోట్లకు సువార్తను కొనిపోడానికి యుద్ధంనుండి తిరిగి వచ్చిన అనేక మంది క్రైస్తవులు తీర్మానించుకున్నారు. యుద్ధానికి సంబంధించి, లోకం బలత్కారానికి దిగినంత మాత్రాన దేవుడు అలా చేస్తాడని దాని అర్థం కాదు. ఆయన తన ఉద్దేశాలను జరిగించుకుంటారు.

ఇక్కడ రెండు మాటలు హెచ్చరికగా తీసికోవాలి: (1) సింబాలిజాన్ని విపరీతమైన వర్ణన చేయకుంటే, గుర్రాలు వాటి రౌతులను యుద్ధ సూచనగా ఆలోచన చేస్తే నాకేవిధమైన అభ్యంతరం లేదు. రౌతులు గుర్రములనే తన చిత్రాన్ని భీకరమైన వాస్తవికంగా భవిష్యత్తులో తన పాఠకులు ఊహిస్తారనే భావన యోహానుకు ఆశ్చర్యం వినోదం కూడ కలిగించి యుండవచ్చునని G. R. Beasley-Murray వ్యాఖ్యానించాడు.[29] Warren Wiersbe యిలా వ్రాశాడు,

> మనం ఎరిగినట్టు యుద్ధ అశ్వాలకు ఈ వర్ణన సరితూగదు, ఆ విషయానికి వస్తే, టాంక్స్‌వంటి నవీన యుద్ధ సామాగ్రికి కూడ. ఇది అక్షరార్థమైన సైన్యం కాదని చెప్పడానికి, మరియు (చైనావంటి) ఒక దేశాన్ని సూచించి 20 కోట్ల మంది సైన్యం అని చెప్పడంవలన, అట్లు నమ్మడంవలన యోహాను యొక్క సందేశాన్ని పొందకుండ పోవడమే ఔతుంది.[30]

(2) భౌతికమైన యుద్ధానికి అది పరిమితి చేయకుంటే, సాధారణమైన విధానంలో, గుర్రాలు వాటి రౌతులు యుద్ధానికి సింబాలిక్‌గా ఉన్నట్టు తలంచితే నాకు ఏ విధమైన ఆక్షేపణ లేదు. మనిషి యొక్క అమానుషత్వానికి భౌతిక యుద్ధం తార్కాణమైయుంది. ఎందుకంటే, యుద్ధంలో తరచుగా (నిర్దోషులు) అమాయకులు బాధననుభవిస్తారు – యిది సాధారణమైన జీవితం విషయంలోను నిజమైయుంటుంది.

నేను ఈ పాఠాన్ని సిద్ధం చేస్తుండగా, జనవరి, 1998 *Christian Chronicle* ప్రతి[31] నాకు అందింది. పరుల సొత్తు తగులబెట్టిన కథ అందులో వచ్చింది. 6, 7 కోట్లు ఖరీదయ్యే ఓక్లహోమా క్రిష్టియన్ యూనివర్సిటీ ఆస్తి ధ్వంసం చేయబడింది. Paducah, Kentucky హై స్కూల్లో ఒక యువకుడు ప్రార్థనకు కూడిన విద్యార్థులను షూట్ చేయనారంభించినట్టు దాని క్రింద వ్రాయబడింది. ఆ గ్రూపులో ముగ్గురు సంఘ సభ్యులు.

ఆలాటి విపత్కర విషయాలు హెడ్‌లైన్స్ అయ్యాయి; కాని అనుదినం పాపమనేది యితరుల జీవితాల మీద తాకిడి తెస్తుంది: ఒక పురుషుడు మరొక స్త్రీ కొరకు తన

భార్యను విడనాడతాడు, దానితో కుటుంబంలోని ప్రతి సభ్యుని అది బాధిస్తుంది. తాగి మోటారు వాహనాన్ని నడిపించేవాడు మరియొకని, వాని భార్యను చంపాడు, దానితో వారి ముగ్గురు పిల్లలు దిక్కులేనివారయ్యారు. తన సొంత మార్గం కావాలని కోరుకునే ఒకడు స్థానిక సంఘాన్ని చీల్చి, ప్రభువు వద్దనుండి జనులను పారదోలాడు.[32] అగ్ని దహించునట్టు, ధూమము కబళించునట్టు, గంధకము కాల్చునట్టు, మన పాపములు హాని కలిగించి నశింపజేస్తాయి. (యితరులను.)

## ముగింపు

దేవుని హెచ్చరికలు ఉన్నాసరే, మానవ జాతి మార్పు పొందకయుండే స్థితిని మన తరువాత పాఠంలో మనం చూడబోతాం:

> ఈ దెబ్బలచేత చావక మిగిలిన జనులు, దయ్యములను, చూడను వినను నడువను శక్తి లేనివై, బంగారు వెండి కంచు రాయి కఱ్ఱలతో చేయబడిన తమ హస్త కృతములైన విగ్రహములను పూజింపకుండ విడిచిపెట్టునట్లు మారుమనస్సు పొందలేదు. మరియు తాము చేయుచున్న నరహత్యలును మాయమంత్రములును జారచోరత్వములును చేయకుందునట్లు వారు మారుమనస్సు పొందినవారు కారు (9:20, 21).

అనేకులవలె నీ హృదయం కఠినం కాలేదని నేను నమ్ముతున్నా. నీవు యింకను వింటావని నా ప్రార్థన. నీవు నీ పాపంనుండి మరలవలసి వస్తే – నేడే ఆ పని చేయి – నీ నిమిత్తమును, నీవు ప్రేమించేవారి నిమిత్తం ఆ పని చేయి.[33] యితరుల జీవితాల మీద పాపానికి భయంకరమైన ప్రభావం ఉంటుంది!

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

నీవు ఈ పాఠాన్ని ఉపదేశించినా, ప్రసంగించినా, "బూరలు హెచ్చరించుటకు!" అనే చార్టును నీవు రివ్యూ చేయగోరవచ్చు.

ఈ పాఠానికి పర్యాయపు పేర్లు "నరకంనుండి గుఱ్ఱపు రౌతులు" మరియు "తలలైనా తోకలైనా నీవు నష్టపోతావు."

"పాపము యొక్క వేదింపు" అనేది మరో పేరు. "అగాధమునుండి వచ్చిన మిడతలు" అనే పేరును వాడుకోవచ్చు.

ఒక ప్రత్యేకమైన పాపము యొక్క ఫలితాలను గూర్చి ప్రసంగించవచ్చు – పురుషులతో పురుషులు, స్త్రీలతో స్త్రీలు అవాచకమైనవి చేయడం AIDS వస్తుందని ప్రకటించ బడుతుంది.

"నరకమునకు ముందు రుచి," "దేవుని హెచ్చరికలను అలక్ష్యం చేయడమనే తప్పు" అనే రెండు ఒకే ప్రసంగంగా చేయవచ్చు.

## సూచనలు

[1]Earl F. Palmer, *1, 2, 3 John & Revelation,* The Communicator's Commentary Series, vol. 12 (Dallas: Word Publishing, 1982), 188. [2]నిర్గమకాండము 37:25 ధూపవేదిక యొక్క "కొమ్ములను" గూర్చి తెలిపింది. అపొకలిప్టిక్ సాహిత్యంలో కొమ్ములు సాధారణంగా బలాన్ని సూచిస్తాయి. "బంగారు ధూపవేదిక యొక్క నాలుగు కొమ్ములు" ప్రాముఖ్యమైనవి ఎందుకంటే కొన్నిసార్లు బలి రక్తము ఆ కొమ్ములకు పూయబడతాయి (లేవీయకాండము 4:7). [3]యూఫ్రటీసు వద్ద దూతలు బంధింపబడి విడుదల చేయబడ్డారు. వారు ఎక్కడికైనా వెళ్లే స్వాతంత్ర్యం గలవారని సూచింపబడింది. [4]బూర ఊదే దూత తాను ప్రకటించే సందేశంతో మునిగిపోయింది. [5]See Ray Summers, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 159. [6]G. R. Beasley-Murray, *The Book of Revelation,* The New Century Bible Commentary Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1974), 164. [7]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 235. [8]*The Simple English™ Bible, International Edition* (Dallas: International Bible Foundation, 1980). [9]8:7–12లో "భూమిలో మూడవ భాగము కాలిపోయెను" (మొదటి బూర), "సముద్రములో మూడవ భాగము రక్తమాయెను" (రెండవ బూర), "నీళ్లలో మూడవ భాగము మాచిపత్రియాయెను" (మూడవ బూర), సూర్య చంద్ర నక్షత్రములలో మూడవ భాగము చీకటి కమ్మెను (నాల్గవ బూర). [10]ఆ రెండు గుంపుల దూతలు ఒక్కటేయని చెప్పడానికి ఏ హేతువు లేదు గాని, అవి ఒక్కటి కాదు అని నమ్మడానికి పలు కారణాలున్నాయి: 7వ అధ్యాయంలోని దూతలు పట్టుకొనియున్నారు, 9వ అధ్యాయంలోని దూతలు బంధింపబడియున్నారు. ఆ రెండు గుంపులవారు వేరు స్థలాల్లో ఉన్నారు.

[11]"నాల్గవ" సంఖ్యపై సింబాలిక్ ప్రాముఖ్యత కొరకైన వ్యాఖ్యానం కొరకు "ప్రకటన, 1వ" పుస్తకంలో చూడు. [12]M. Robert Mulholland, Jr., *Revelation: Holy Living in an Unholy World,* Francis Asbury Press Commentary, gen. ed. M. Robert Mulholland, Jr. (Grand Rapids, Mich.: Francis Asbury Press, 1990), 198. [13]"Morph" అనేది *"metamorphosis,"* అనేదానికి హ్రస్వ రూపం, "రూపము లేక ఆకారము మార్పు" అని అర్థం. [14]Michael Wilcock, *I Saw Heaven Opened: The Message of Revelation,* The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Intervarsity Press, 1975), 98-99. [15]Summers, 158-59. [16]Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 143. [17]Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 202. [18]"రౌతులు" అనే పదం తర్జుమాదారులచే కలుపబడింది. గుర్రాలకు, రౌతులకు మైమరువులున్నాయో – లేక యిరువురికి ఉన్నాయో స్పష్టంగా లేదు. పార్తీయుల సైన్యంలో అటు గుర్రాలకు, యిటు రౌతులకు మైమరువులుండేయి. [19]"రంగు" అనే పదం తర్జుమాదారులు కలిపారు. మైమరువులు "అగ్ని," ధూమాలుగా ఉన్నాయి. [20]"Hyacinth" అనే గ్రీకు పదానికి అక్షరార్థమైన తర్జుమా. నీలిరంగులో ఉన్న "రత్నము" అని అర్థం. (అదే పదం 21:20లో నీలిరంగు రత్నానికి ఉపయోగింపబడింది.) 9, 21 అధ్యాయాలలో KJV "jacinth" అని ఉపయోగించింది. ... 9:17 చివరి భాగంలో "ధూమము" అనే పదం ఉపయోగింపబడింది. గనుక "hyacinth"ని smoky blueగా మనం చూడవలసి ఉండవచ్చు.

[21]పాత నిబంధనలో ఈ పద ప్రయోగపు ఉదాహరణల కొరకు, కీర్తనలు 11:6; యెషయా 34:9, 10; యెహెజ్కేలు 38:22లను చూడు. [22]Eldred Echols, *Haven't You Heard? There's a WAR Going On!: Unlocking the Code to Revelation* (Fort Worth, Tex.: Sweet Publishing, 1995), 180. ప్రత్యేకమై గుంపు అనే తప్పు సిద్ధాంతం Echols మనస్సులో ఉంది. [23]పాములవంటి తోకలకును, "అపవాదియని పిలువబడే ఘట సర్పానికిని" కొంత సంబంధం గుప్తమైయుండవచ్చు (12:9). [24]పార్తీయ రౌతులు శత్రువుల మీదికి వెళ్లేటప్పుడు తన అంబుల మీద ఆధారపడతారు, వెనుకకు తిరిగి వెళ్లేటప్పుడు వారి గుర్రముల తోకల మీద ఆధారపడతారని చాలమంది వ్యాఖ్యానకర్తలు గుర్తించారు. 19వ వచనంలోని అలంకారంపై దీని ప్రభావం ఉందో లేదో తెలియదు. [25]"ప్రకటన, 1లో" "నాథా, ఎందాక?" మరియు "మేల్కొలుపు – దేవుని పిలుపు," "పాపము యొక్క స్వనాశన స్వభావం" ఈ పుస్తకంలో కన్పించే పాఠాలను చూడు. [26]క్లాసులో ఈ పాఠం చెప్పుతున్నట్టయితే, ఈ సైన్యపు దర్శనం మీద నీ విద్యార్థుల అభిప్రాయం తెలిసికొనడం ఉపయుక్తం. [27]రోమా సైన్యాన్ని ఒకటికంటె ఎక్కువ సార్లు జయించిన పార్తీయ దండయాత్ర సాధ్యమైన

మినహాయింపు. ... [28]ఈ సైన్యాన్ని రెండవ ముద్రను విప్పినప్పుడు వచ్చిన ఎర్రని గుర్రముతో పోల్చవచ్చు (6:3, 4). "ప్రకటన, 2లో" కన్పించే "నో సర్‌ప్రైజెస్," "ఉరుముతున్న డెక్కల ధ్వనులు" అనే పాఠాలను చూడు. [29]Beasley-Murray, 166-67. [30]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 595.

[31]The *Christian Chronicle* అనేది క్రీస్తు సంఘపు అంతర్జాతీయ వార్తా పత్రిక. [32]ఒక వ్యక్తి యితరులపై వ్యతిరేకమైన ప్రభావాన్ని చూపుతాడో ఉదాహరణల కొరకు నేను క్లాసులో అడిగాను. [33]ఈ పాఠం ప్రసంగంగా ఉపయోగించితే, ప్రభువుకు లోబడడానికి ఏమి చేయాలో శ్రోతలకు చెప్పు.

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. బైబిల్లో ప్రస్తావించినట్టు యూఫ్రటీసు నది కాలాలను సర్వే చేయి. యూదులకు ఆ నది యొక్క ప్రాముఖ్యత ఏమి? రోమీయులకు ఏమి?
2. "అదే సంవత్సరము, అదే నెలలో, అదే దినమున, అదే గంటకు" అనే ప్రయోగానికి అర్థమేమి (9:15)?
3. "20 కోట్లకు" అనే సింబాలిక్ సంఖ్య అర్థమేమి?
4. గుర్రాలను వాటి రౌతులను వర్ణించు – ఆయా వివరాలకున్న సాధ్యమయ్యే అర్థమేమి? వర్ణన అంతా చదివిన తరువాత నీకు వచ్చే యింప్రెషన్ ఏమి?
5. గుర్రాల నోళ్లనుండి అగ్ని ధూమము వెడలుటలో ఉండే సాధ్యమైన ప్రాముఖ్యత ఏమి?
6. ఇతరుల జీవితాలపై పాపము యొక్క ప్రభావానికి ఈ పాఠం పలు ఉదాహరణల నిస్తుంది. ఇంకా ఎక్కువ ఉదాహరణలను నీవు ఆలోచింపగలవా?



**నరకమునుండి వచ్చిన రౌతులు గుర్రాలు (9:16–19)**